## రైతుభరోసా ఇవాల్సిందే

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 20,(ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర రైతులకు ప్రభుత్వం రైతుబరోసా ఆవాల్సిందేనని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్, మాజి ఎంపిటిసి మాణెయ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి రైతుకు రైతుబరోసా అందించాలని అన్నారు. వర్షాకాలపు రైతుబరోసా డబ్బులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ బాబురావు, నాయకులు అక్రమ్, అజ్మీరి, నర్సింహులు, పాండు, కొండి యాదయ్య, రాములు,కోనేరు నరింగరావు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తికి జైపాల్‌యాదవ్ ఒరగబెట్టిందేమి లేదు

### -టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్

**ఆమనగల్లు, అక్టోబర్20,ప్రభాతవార్త:** మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన జైపాల్‌యాదవ్ కల్వకుర్తి నియోజకవర్గానికి చేసిందేమి లేదని టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి కోసమే జైపాల్‌యాదవ్ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిపై అర్థరహిత ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ కసిరెడ్డిని విమర్శిస్తే సహించేదిలేదని ఆయిళ్ళ ఘాటుగా అన్నారు. ఆదివారం ఆమనగల్లు పట్టణంలోని కళ్యాణి గార్డేన్స్‌లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మా, మండల పార్టీ అధ్యక్షుడు తెల్గమళ్ళ జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, సీనియర్ నాయకులు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి బిక్యనాయక్, హన్మనాయక్‌తో కలిసి స్థానిక ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ విలేకరులతో మాట్లాడారు. ఈసంధర్బంగా ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన ప్రజాసంక్షేమాభివృద్ధికి పెద్దపీఠ వేస్తుందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నిరంతరం ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారథిగా ఉంటూ ప్రజా పాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుంది తప్ప, పదేళ్ళ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేసింది శూన్యమన్నారు. పట్టింపులేని ధోరణితోనే కల్వకుర్తి నియోజకవర్గం వెనుకబాటుతనానికి గురైందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి ప్రాంత అభివృద్ధికి తోడ్పాడుతున్నాడన్నారు. నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చదిద్దేందుకు ఎమ్మెల్యే కసిరెడ్డి కృషి చేస్తున్నట్లు ఆయిళ్ళ అన్నారు. డి-82 కాలువ సాగునీరు, రైతులకు భూపరిహారం అందించడంలో, రహదారుల అభివృద్ధికి 200కోట్లకు పైగా నిధులు రాబట్టడంలో కసిరెడ్డి సఫలికృతుడైన్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే కసిరెడ్డి సారథ్యంలో కల్వకుర్తి ప్రాంతం మొత్తం వేగంగా అభివృద్ధి సాధిస్తుందని, ట్రిబుల్‌ఆర్, స్కిల్ యూనివర్సిటీ, ఫోర్త్‌సిటీ వంటి ప్రాజెక్టులు అందుకు దోహదపడుతాయని ఆయిళ్ళ ధీమా వ్యక్తం చేశారు. ప్రజల కోసం నిరంతరం కష్టపడుతున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డిపై నిందలు మోపడం జైపాల్‌యాదవ్ అవివేకానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో బిచ్యనాయక్, ప్రభాకర్, మానయ్య, దావ ధనంజయ్య, అద్దాల రాములు, వస్పుల మానయ్య, ఖాదర్, ఎంగలి ప్రసాద్, కృష్ణనాయక్, ఫరీద్, ఆరీఫ్, వస్పుల శ్రీశైలం, వస్పుల శ్రీకాంత్, ఖాదర్, వెంకటేష్, మండ్లి రాములు, ఖలీల్, ఢిగ్రీ కృష్ణ, అజీమ్, అలీమ్, పులికంటి మైసయ్య, హీరానాయక్, జవహర్‌లాల్‌నాయక్, వెంకట్‌రెడ్డి, గాజుల సురేష్, వాటర్‌బాబా, యాదయ్య,తులసీరాం, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యాశాఖ కమిషన్ సభ్యులుగా చారగొండకు అవకాశం ఇవ్వడం హర్షనీయం

**మాడ్గుల,అక్టోబర్20,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ ఏర్పటు చేసి సభ్యులుగా డాక్టర్ చారగొండ వెంకటేశ్‌కు అవకాశం కల్పించడం హర్షనీయమని ఆర్కపల్లి,అన్నబోయిన్‌పల్లి తాజా మాజీ సర్పంచ్‌లు ఏర్పుల జంగయ్య,పోలే యాదయ్యలు అన్నారు.ఆదివారం హైదరాబాద్‌లోని చారగొండ వెంకటేశ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ, పూల బొక్కలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నాయకుడిగా విద్యపట్ల పూర్తి అవగాహన ఉన్న డాక్టర్ చారగొండ వెంకటేశ్‌కు కమిషన్ సభ్యులుగా అవకాశం కల్పించడం అభినం దనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సిర్స వాడ చంద్రశేకర్ ప్రజాపతి,మిడిదొడ్డి రామకృష్ణప్రజాపతి,కొత్ర రాజేష్,పులికంటి సాలయ్య,ఏర్పుల దినేష్ పాల్గొన్నారు.



కమిషన్ సభ్యులు చారగొండను కలిసిన నాయకులు

## పోచారం మున్సిపల్‌లోని విలీన గ్రామాల్లో పర్యటించిన చైర్మన్

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 20, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ విలీన పంచాయతీల్లో ఆదివారం మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి పర్యటించి సమస్యలను అడిగితెలుసుకున్నారు. మున్సిపల్ పరిధిలోని కొర్రెముల, వెంకటాపూర్, చౌదరిగూడలోని వెంకటాద్రి టౌన్‌షిప్ ఫేజ్ 1,2, యాదాద్రి కాలనీ, వైభవ్ కాలనీల్లో చైర్మన్ పర్యటించి డ్రైనేజీ, పారిశుధ్యపనులను పరిశీలించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగితెలుసుకున్నారు. చైర్మన్ వెంబడి నారపల్లి కౌన్సిలర్ ఎస్. రవీందర్ గౌడ్, నాయకులు ఆకిటి బాల్‌రెడ్డి, సతీశ్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా బిజెపి వడ్లనందు

**కోట్‌పల్లి అక్టోబర్ 20, ప్రభాతవార్త:** కార్యకర్తలకు బిజెపి పూర్తి అండగా ఉంటుందని బిజెపి వికారాబాద్ కోఆర్డినేటర్ వడ్ల నందు స్పష్టం చేశారు. ఆదివారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని నాగసాన్‌పల్లితండాలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నర్విహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా హజరై అయన మాట్లాడారు. బిజెపి పార్టీ పట్ల యువత ఆసిక్తి రోజు రోజుకు పెరుగుతుందన్నారు.మండల పార్టీ అధ్యక్షులు క్రిష్ణయాదవ్, మండల ప్రధాన కార్యదర్శి కె. చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ బందయ్య, సీనియర్ నాయకులు రవి, శివకుమార్, రాజు, నాగిరెడ్డి, సర్దార్, హరిప్రసాద్, ప్రవీణ్, కార్యకర్తలు పాల్గోన్నారు,

## అభివృద్ధిలో కల్వకుర్తి వెనుకబాటుకు జైపాల్‌యాదవ్ కారణం

**ఆమనగల్లు, అక్టోబర్20, ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడి పోవడానికి కారణం మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ కారణమని కేఎన్ఆర్ యువసేన జిల్లా నాయకుడు విజయ్‌రాథోడ్ అన్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించినా స్వలాభం తప్ప ప్రజాప్రయోజనాలు, మౌలిక వసతులు కల్పిండంలో ఆయన పూర్తిగా విఫలం చెందాడని రాథోడ్ ఆరోపించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని జైపాల్‌యాదవ్ విమర్శంచడాన్ని విజయ్‌రాథోడ్ ఖండిస్తూ ఆదివారం విలేకరులకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈసంధర్బంగా ఆయన జైపాల్‌యాదవ్‌పై విమర్శలు గుప్పించారు. కసిరెడ్డి నారాయణరెడ్డిని రాజకీయంగా అణగదొక్కేందుకు గుర్కా జైపాల్‌యాదవ్ కుటిల ప్రయత్నాలు చేశాడని విమర్శించారు.

కల్వకుర్తి ప్రజలు కసిరెడ్డికి పట్టం కడితే జైపాల్‌యాదవ్ జీర్ణించుకోలేక అర్ధరహిత ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి ప్రాంత అభివృద్ధి కట్టుబడి ఉన్నాడని, ఈప్రాంత అభివృద్దే ధ్యేయంగా విశేషంగా కృషి చేస్తున్నాడని అన్నారు. కార్యక్రమంలో మేడిగడ్డ మాజీ ఉపసర్పంచ్ మల్లేశ్‌నాయక్, రాజ్‌కుమార్, రమేశ్‌నాయక్, రాములు, నరేశ్‌నాయక్ తదితరులు ఉన్నారు.







## మాజీ వార్డు సభ్యున్ని ఔదార్యం

### స్వంత ఖర్చులతో బోరు మోటార్ తవ్వించిన వైనం

**నందిగామ,అక్టోబరు 20,ప్రభాతవార్త:** సేవే మార్గంగా అభివృద్దే లక్ష్యం గా సమాజ సేవాకార్యక్రమాల్లో అడుగులు వేస్తూ తమదైన శైలిలో జనం చేత ప్రశంసలు అందుకుంటూ పలువురికి ఆదర్శంగా నిలిచారు. నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ గుండాల వేణు స్వంత ఖర్చులతో మంచినీటి బోరు బావిని తవ్వించి బోర్ మోటర్‌ను బిగించి ఆదివారం ప్రారంభించారు. నిరుపేద పిల్లలకు చదువులు ప్రోత్సహిస్తూ ఆర్థిక సాయం అందజేస్తూ సమా జసేవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన గుండాల వేణును గ్రామస్తులు అభినందించారు.

## ఘనంగా కోటమైసమ్మకు పూజలు

**నందిగామ,అక్టోబరు 20,ప్రభాతవార్త:** నందిగామ మండల కేంద్రంలో ఆదివారం కోటమైసమ్మకు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అమ్మోరు తల్లి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని వేడుకున్నా రు. ఈ వేడుకల్లో షాద్‌నగర్ ఏఎంసి చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి మాజీ జెడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ మాజీ సర్పంచ్‌లు జిల్లెల్ల వెం కట్‌రెడ్డి వంకాయల రామన్న కొమ్ము కృష్ణ మాజీ ఎంపిటిసిలు చంద్ర పాల్ రెడ్డి జిల్లెల్ల దామోదర్‌రెడ్డి ఎర్ర అంజయ్య గౌడ్ నాయకులు రేగొండ రవీందర్ రెడ్డి జిల్లెల్ల జనార్ధన్‌రెడ్డి జిల్లెల్ల రామ్‌రెడ్డి రేగొండ రవీందర్‌రెడ్డి ఏకుల వెంకటయ్య లింగం ప్రభయ్య చించోటి కృష్ణగౌడ్ బి కృష్ణ టైలర్ కృష్ణ శ్రీకాంత్‌గౌడ్ బిజంగయ్య గౌడ్ ఏకుల అంజయ్య ఏకుల రవి గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.

## గ్రూప్-1 పరిక్షలకు సర్వం సిద్ధం

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** గ్రూప్-1 మోయిన్ రాత పరిక్షలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆరు పరిక్ష కేంద్రాల్లో అధికార యంత్రాంగం పరిక్ష నిర్వహణకు సర్వం సిద్ధం చేసింది. ఈ కేంద్రాల్లో 4024మంది అభ్యర్థులు పరిక్షలకు హాజరుకానున్నారు. పరిక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేల చర్యలు తీకొనూన్నరు.పరిక్షా కేంద్రాలను అదివారం ఎస్ఓటి డిసిపి మురళీధర్, మహేశ్వరం అదనపు డిసిపి సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం ఎసిపి కెపివి రాజు, సిఐ సత్యనారాయణలు పరిశీలించారు.

## విద్యాశాఖ కమిషన్ సభ్యులుగా చారగొండకు అవకాశం ఇవ్వడం హర్షనీయం

**మాడ్గుల,అక్టోబరు 20,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ ఏర్పటు చేసి సభ్యులుగా డాక్టర్ చారగొండ వెంకటేశ్‌కు అవకాశం కల్పించడం హర్షనీయమని ఆర్కపల్లి,అన్నబోయిన్‌పల్లి తాజా మాజీ సర్పంచ్‌లు ఏర్పుల జంగయ్య,పోలే యాదయ్యలు అన్నారు.ఆదివారం హైదరాబాద్‌లోని చారగొండ వెంకటేశ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ,పూలబొక్కలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నాయకుడిగా విద్యపట్ల పూర్తి అవగాహన ఉన్న డాక్టర్ చారగొండ వెంకటేశ్‌కు కమిషన్ సభ్యులుగా అవకాశం కల్పించడం అభినందనీయం అన్నా రు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సిర్సవాడ చంద్రశేకర్ ప్రజాపతి,మిడిదొడ్డి రామకృష్ణప్రజాపతి,కొత్ర రాజేష్,పులికంటి సాలయ్య,ఏర్పుల దినేష్ తదితరులు పాల్గొన్నారు.








## ప్రజల కష్టాలు పట్టించుకోని ప్రభుత్వాలు

### సిపిఎం జిల్లా కార్యదర్శి అశోక్



**మేడ్చల్, అక్టోబర్ 20. ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కష్టాలు పట్టించుకోవడం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అశోక్ అన్నాడు. సిపిఎం మేడ్చల్ మండల పార్టీ రెండవ మహాసభలను పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కష్టాలను పట్టించుకోకుండా బడా బాబుల కొమ్ము కాస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టడం మానుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ మండల సిపిఎం నూతన కమిటిని ఎన్నుకుని కమిటీ ప్రధాన కార్యదర్శిగా నరేష్, సభ్యులుగా రమేష్, నర్సింగ్‌రావు, ప్రశాంత్, నర్సింగ్‌రావు, కొమురయ్య, వసంత, జ్యోతిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.






# రైతుభరోసాను ఎగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

**షాబాద్, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** వానాకాలం రైతుభరోసాను ఎగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్దిచెబుతారని బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు పట్నం అవినాష్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు భరోసాను ఎత్తివేయడంపై ఆదివారం బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో బెంగళూర్=ముంబై బైపాస్ జాతీయ రహదారిపై ధర్నా చేయడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించి విడిచిపెట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, చెరువుల ప్రక్షాళన లాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోని వస్తునే రైతు భరోసాను ఎత్తివేసి, మిగిత పథకాలను కూడా నీరుగార్చే ప్రయత్నం చేస్తుందన్నారు. ఎన్నికల ముందు 420హామీలు ఇచ్చిందనని, ఇప్పటిదాకా ఒక హామీని కూడా నెరవేర్చలేకపోయిందన్నారు.ఎంతో కష్టపడి ఉద్యమాలు చేసి తెలంగాణ సాధించుకున్నామన్నారు. రైతుభరోసా తిరిగి పునరుద్దరించేదాకా తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌రావు, కార్యదర్శి శ్రీరాంరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మెన్ శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ శేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు దేశమోళ్ల ఆంజనేయులు, ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ఉన్నారు.

## కాంగ్రెస్‌ను భూ స్థాపితం చేస్తాం

**హామీల అమలులో రేవంత్ ప్రభుత్వం విఫలం : మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 20) :** ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని భూ స్థాపితం చేస్తామని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఆదివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఎదురుగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో రైతు బంధు ఎత్తివేయడంపై నిర్వహించిన నిరసన దీక్షలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. మాయ మాటలు నమ్మిన తెలంగాణ ప్రజలు ఆ పార్టీకి ఓటు వేసి తప్పు చేశామని భావిస్తున్నారని అన్నారు. ఎన్నికలకు ముందు చేతగాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని నెరవేర్చకుండా కాలయాపణ చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా, చెరువుల ప్రక్షాళన వంటి కార్యక్రమాలు ఎన్నో చేపట్టామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు బంధును ఎత్తివేసి తెలంగాణ రైతాంగాన్ని మోసం చేసిందన్నారు. మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తుందే గానీ కొత్తగా ప్రజలకు ఏమీ చేయడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్ముకొని అప్పులు చేసిన రైతులకు అప్పులే మిగిలిపోయాయని అన్నారు. రైతులకు అన్ని విధాల బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉండేదని కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు పరిస్థితి దయనీయంగా తయారైందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఒకప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తలపిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పిచ్చి చేష్టల మూలంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతు బంధును ప్రభుత్వం తిరిగి ఇచ్చే వరకు నిరంతర పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నట్‌రాజ్, మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు.




## చెరువుల చుట్టూ ఉన్న ఇండ్లు అక్రమాలు కావు

**పేద ప్రజల ఆశల సౌదాలను కూల్చడం తగదు : మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్**

**మేడ్చల్, అక్టోబర్ 20. ప్రభాతవార్త :** చెరువుల చుట్టూ ఉన్న ఇండ్లలో 99 శాతం అక్రమాలు కావని, అవేవి పట్టకుండా పేద ప్రజలు కష్టంచి కట్టుకున్న ఇండ్లను కూలగొట్టడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.



గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని అపర్ణ కానోపీ వెంచర్‌లో ఆదివారం ఉదయం నిర్వహించిన బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుల చుట్టూ ప్రభుత్వ అనుమతితోనే పేదలు ఇండ్లు కట్టుకున్నారని, వాటిని అక్రమమని రాష్ట్ర ప్రభుత్వం కూల్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజల కోపానికి దిగివచ్చి కూలగొట్టం అని నంగనాచి మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో జీతాలు ఇచ్చే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వాని లేదని, అప్పుల ఊభిలో కూరుకుపోయిందని వారే ఆరోపిస్తున్నారని పేర్కొన్నారు. రెండు నెలల కాలంలో ఆరు గుళ్లను ధ్వంసం చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. అనంతరం బిజెపి పార్టీ నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రతి ఒక్కరు సభ్యతం తీసుకుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, సరస్వతి మోహన్‌రెడ్డి, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు కృష్ణాగౌడ్, పవన్‌రెడ్డి, హరీష్, విశ్వనాథ్, మధూకర్, కిషన్, శ్రీధర్, అశోక్. నవీనీత తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రగతి, రక్షణ బీజేపీతోనే సాధ్యం

**బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి**

షాబాద్, అక్టోబర్ 20, ప్రభాతవార్త : దేశ ప్రగతి, రక్షణ బీజేపీతోనే సాధ్యమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని కుర్వగూడ గ్రామంలో బీజేవైఎం మండల అధ్యక్షులు దాదె మహేశ్ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....పీఎం నరేంద్రమోడీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి దూసుకుపోతుందన్నారు. పేదలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేవిధంగా చూడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల దళితమోర్చా అధ్యక్షులు మహేందర్, నాయకులు నరేష్, రామకృష్ణ, ఆశోక్, సునీల్, శ్రీశైలం, శివ తదితరులు ఉన్నారు.




## మేడ్చల్ మార్కెట్ కమిటీని అభివృద్ధి చేయాలని బిజెపి నాయకుల వినతి

**మేడ్చల్, అక్టోబర్ 20. ప్రభాతవార్త :** మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీని అభివృద్ధి చేసి రైతులకు ఉపయోగపడే విదంగా తీర్చిదిద్దాలని కోరుతూ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ నర్సింహ్లు యాదవ్‌కు బిజెపి నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలోని పది సంవత్సరాల కాలంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్‌లుగా ఎన్నికైన ఆ పార్టీ నేతలు మార్కెట్ కమిటీని అభివృద్ధి చేయలేదని ఈ సందర్బంగా బిజెపి నాయకులు పేర్కొన్నారు. మేడ్చల్ మార్కెట్ కమిటి సంపదను రాష్ట్రంలోని జగిత్యాలు, తూప్రాన్, గజ్వేల్, మహేశ్వరం మార్కెట్ కమిటీలకు అప్పటి రాష్ట్ర పాలకుల ఆదేశాలతో అప్పు రూపంలో ఇచ్చారని ఆరోపించారు. అప్పట్లో ఆది సుమారు రూ 10 కోట్ల 60 లక్షల వరకు ఇప్పుడు మిత్తితో రూ 12 కోట్ల వరకు ఉండవచ్చని తెలిపారు. వెంటనే వాటిని తీసుకోచ్చి ఇక్కడి రైతులకు ఉపయోగపడే విదంగా మార్కెట్ కమిటిని తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు అంజనేయులు, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ హంసరాణి, నాయకులు వంశీదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## హిందు సంఘం నాయకులపై దాడులు చేయడం దారుణం

**హిందు సంఘం నాయకులు సందీప్ కుమార్**



**పెద్దేముల్, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** శాంతియుతంగా నిరసన చేస్తున్న హిందు సంఘం నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు చేయడం దారుణమని ఆ సంఘం నాయకులు సందీప్ కుమార్ ఆరోపించారు. హైద్రాబాద్‌లోని ముత్యాలమ్మ ఆలయంలో ఉన్న విగ్రహం దాడిపై శనివారం సికింద్రాబాద్‌లో హిందు సంఘాలన్ని నిరసన కార్యక్రమం జరుపుతున్న సమయంలో తెలంగాణ ప్రభుత్వం నిరసన కారులపై పోలీసులు లాఠిలతో దాడి చేసి వారిని పోలీస్‌స్టేషన్ తరలించారు. దీంతో హిందు సంఘాల నాయకులు ఆదివారం పెద్దేముల్ మండలం మంబాపూర్ ప్రదాన చౌరాస్తాలో రాస్తారో కో నిర్వహించారు. ఈ సందర్బంగా సందీప్ కుమార్ మాట్లాడుతూ హిందువులపై దాడులు చేస్తున్న ప్రభుత్వం దిగిపోవాలని డిమాండ్ చేశారు. అందుకు నిరసనగా సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నాదేపల్లి రాము, వీరు శివాజీ, మారుతి, శంకర్.జి,రవిందర్, రాఘవేందర్‌రెడ్డి, సాయి, నరేష్, లక్ష్మన్, ప్రకాష్, శివ తదితరులు పాల్గొన్నారు.















## అత్యంత వైభవోపేతంగా అవతార ప్రకటనదినోత్సవ వేడుకలు

**షాద్‌నగర్, అక్టోంబర్ 20, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ మున్సిపరిధిలోని పరిగి రోడ్డులోని శ్రీ సత్య సేవాకేంద్రంలో పుట్టపర్తి సత్యసాయి బాబావారి అవతార ప్రకటన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం 8 గంటలకు రుద్రపారాయణం మహాన్యాస పూర్వకంగా అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు. అనంతరం పరమ శివునికి అభిషేకం, అష్టోత్తర నామపూజ, మహా మంగళ హారతి వంటి కార్యక్రమాలతో ఆ ప్రాంగణమంతా మారుమ్రోగింది. అనంతరం సత్యసాయి యువజన విభాగం ఆధ్వర్యంలో 99 భజనల కార్యక్రమం నిర్వహించారు. శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య బోధనలను విని భక్తజనులు ఎంతో సంతోషించారు. రంగారెడ్డి జిల్లాలోని వివిధ సమితుల సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. షాద్‌నగర్‌లో సత్యసాయి సేవా కేంద్రం స్థాపించి 3సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వేడుకలను ఘనంగా జరుపుకోవడం పట్ల భక్తులు ఎంతో ఆనందాన్ని వ్యక్తపరిచారు. మానవ సేవే మాధవ సేవ అన్న స్వామి వారి మాటను అందరూ పాటించి తమ జీవితాలను సార్థకం చేసుకోవాలని సమితి సభ్యులు, పురప్రముఖులు ఎందరో తమ వంతు సహాయ సహకారాలను అందించినందుకు వారికి ప్రత్యేకంగా కృజ్ఞతలు తెలిజేశారు.





## మన దేవాలయాలను మనమే కాపాడుకోవాలి

**కీసర, అక్టోబరు20, ప్రభాతవార్త:** మన దేవాలయాలను మనమే కాపాడుకోవాలని బంగారు మైసమ్మ ఆలయ కమిటీ సలహదారుడు చినింగణి ఆనందరావు అన్నారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడిలో జరిగిన సంఘటనపై విశ్వ హిందూ పరిషత్ ఆద్వర్యంలో నిరసన వ్యక్తం చేసిన యువకులు ఆదివారం మండల కేంద్రమైన కీసరలో అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి సేవ్ హిందూ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముత్యాలమ్మ గుడిలో జరిగిన దాడిని ఖండిచారు. గత కొన్ని నెలల ముందు ఇలాగే ఓ ఆలయంలో దాడి జరిగితే వాడు పిచ్చోడు అని అన్నారు. మళ్లీ ఇప్పుడు ముత్యాలమ్మ ఆలయంలో దాడి జరిగిందన్నారు. ఈ సారి దాడి చేసిన వ్యక్తి చాలా పధకం ప్రకారమే దాడి చేశారన్నారు. ఏంఐఎం పార్టీ కనుసన్నల్లో ఈ దాడి జరిగిందన్నారు. హిందువులు అందరూ కలిసి ఏకదాటిపై ఉండాలన్నారు. నాయకులు బోగారం మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా యువమోర్చ ఉపాధ్యక్షులు నల్ల వెంకట్‌రెడ్డి, నాయకులు రేవంత్, శెట్టి మధు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం

## రైతులకు వెంటనే రైతు భరోసా ఇవ్వాలి : పి.ఎ.సి.ఎస్ చైర్మన్ పాండు యాదవ్



ధర్నాలో మాట్లాడుతున్న పి.ఎ.సి.ఎస్ చైర్మన్ పాండు యాదవ్

**మహేశ్వరం, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని పి.ఎ.సి.ఎస్ చైర్మన్ పాండు యాదవ్, పి.ఎ.సి.ఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వరెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు మహేశ్వరం మండల కేంద్రంలో పి.ఎ.సి.ఎస్ చైర్మన్ పాండు యాదవ్, పి.ఎ.సి.ఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వరెడ్డిల అధ్యక్షతన రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను స్థానిక నాయకులు, రైతులతో కలిసి దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు 420 పథకాలు(హామీలు) అన్ని కూడా తుంగలో తొక్కారని రాష్ట్ర ప్రజలకు తేటతెల్లం అయ్యింది.. కనీసం రైతులకు ఇచ్చిన హామీల్లో కుటుంబానికి రెండులక్షల రూపాయల రుణమాఫీ చివరి రైతు వరకు కుటుంబానికి రూ.2లక్షలు(సంపూర్ణం) రుణమాఫీ చేయాలని దానిగురించి మాట్లాడే నాధుడే లేడన్నారు. ఈ ప్రభుత్వం రుణమాఫీ ఎలా ఉందంటే భోజనాల కోసం పంతిలో అందరిని కూర్చోబెట్టి సగం మందికి వడ్డించిన తరువాత మిగితా సగం మందికి భోజనాలు అయిపోయాయి అని చెప్పిన అన్న చందంగా ఉంది ప్రభుత్వ రుణమాఫీ చేసిన తీరు అని విమర్శించారు. రైతు భరోసా ఎకరాకు రూ.7500 ఇవ్వలేదు, రబీ సీజన్ వచ్చేసింది ప్రభుత్వం మొద్దు నిద్ర వదిలి ఇవన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇదేవిధంగా కొనసాగితే రానున్న రోజుల్లో రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రితో సహా ఎవ్వరిని కూడా తెలంగాణ రైతులు, రైతు సంఘాలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మిమ్మల్ని బయట తిరగనివ్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య, పోతర్ల అంబయ్య యాదవ్, బుస్పగళ్ల జంగయ్య, మునగపాటి నవీన్, కాడమోని ప్రభాకర్, సుధీర్, ఆదీల్ అలీ, యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్, కృష్ణ, అశోక్, కృష్ణ, రవీ, వెంకటేష్, అంజనేయులు, రతన్, జానారెడ్డి, మోతిలాల్, శ్రీశైలం, చంద్రయ్య, రాములు, సురేష్, రాజు, మల్లేష్, గణేష్‌గౌడ్, శివకుమార్, యాదయ్య, నరేష్‌రెడ్డి, రామకృష్ణరెడ్డి, అశోక్‌రెడ్డి, సత్తయ్య, కృష్ణ, సాయిరాం, నర్సింహరెడ్డి, అంజనేయులు గౌడ్, వీరబాబు, బీరప్ప, రవి, రాజు, శివ, సంతోష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పూడూరులో..

**పూడూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** రైతన్నల పెట్టుబడి సాయం రైతు భరోసాను ఎగ్గొట్టే కాంగ్రెస్ ప్రభుత్వనికి తగిన గుణపాఠం చెబుతామని మాజీ ఎంపీపీ, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పుడుగుర్తి మల్లేశం, దేవనొనిగూడ వెంకటయ్య హెచ్చరించారు. వర్షాకాలం సీజన్‌కు గాను కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా వేయనందుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ఆదివారం పూడూరు మండల పరిధిలోని మన్నెగూడ చౌరస్తాలో హైదరాబాద్- బీజాపూర్ జాతీయ రహదారిపై వాహనాలను ఆపి ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి రైతులకు రూ.10వేలకు బదులు రూ.15వేలు రైతు భరోసా వేస్తామని హామి ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే విస్మరించడం ఎంతవరకు సమంజసం?అని నిలదీశారు. పూర్తిస్థాయిలో రైతులకు ఇప్పటివరకు రుణాలు మాఫీ కాలేదని ఆరోపించారు. వృద్ధులకు రూ.4వేల పించన్ ఇస్తామన్న రేవంత్ ప్రభుత్వం ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. కళ్యాణ లక్ష్మీ చెక్కుతో పాటు తులం బంగారం ఎందుకు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒక్కటికూడ పూర్తిస్థాయిలో అమలు కావడంలేదని ఆరోపించారు. ఇప్పటికైన రైతు సంక్షేమం కోరే ప్రభుత్వమే అయితే రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.15వేలు రైతు భరోసాతో పాటు రెండు లక్షల వరకు రుణాలను వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు రాయిస్‌ఖాన్, లక్కం సత్యనారాయణ, రామన్న మాదిగ, వినోద్‌గౌడ్, సాయిలు, దయానంద్‌గౌడ్, వినయ్‌రెడ్డి, సతీష్ పంతులు పలు గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నవాబుపేటలో..

**నవాబుపేట ఆక్టోబర్ 20, ప్రభాతవార్త:** రైతులను మోసం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని బీఆర్ఎస్ నాయకులు దుయ్యాబట్టారు. ఆదివారం నాడు మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుపై బైటా యించి ప్రభుత్వానికి వేతిరేకంగా రైతుల పక్షాన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ. ఇందిరమ్మ రాజ్యం పేరిట కల్లాబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఊసే మర్చిందని వారు విమర్శించారు. రుణామాఫీ చేయడంలో పూర్తిగా ప్రభుత్వం విఫలమైందని రైతులను మోసం చేసిందన్నారు. రైతు భరోసా కుడా అదించలేని దిన స్థితిలో ప్రభుత్వం ఉందని రైతులను అప్పుల పాలు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దయకర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు భరత్‌రెడ్డి, సీనియర్ నాయకులు పోలీసు మల్లారెడ్డి, యువ నాయకులు మహేశ్వర్‌రెడ్డి, శాంతకుమార్, నరేందర్‌రెడ్డి, పురుషోత్తం, తదితరులు పాల్గోన్నారు,

### కొత్తూర్‌లో..

**కొత్తూర్, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** రైతు భరోసా ఎత్తివేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నాయకులు దీక్ష చేపట్టారు. కొత్తూర్ పురపాలక పరిధిలో ముఖ్యకూడలి వద్ద బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ, బాతుక దేవేందర్‌యాదవ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... బీఆర్ఎస్ సర్కార్ రైతుల కోసం చేపట్టిన పథకాలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా రద్దు చేస్తుంది. రైతు భరోసా ఎత్తివేత కూడా ఇందులో భాగమే అంటూ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ, బాతుక దేవేందర్‌యాదవ్ అన్నారు. రైతు భరోసా ఎత్తివేతను నిరసిస్తూ అధిష్టానం పిలుపు మేరకు దీక్ష కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, చెరువుల ప్రక్షాళన లాంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందన్నారు. కానీ అధికారంలోకి వస్తూనే రైతు భరోసాను ఎత్తివేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మిగిత పథకాలను కూడా నీరుగార్చే ప్రయత్నం చేస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వం 420 హామీలు ఇచ్చిందన్నారు. ఇప్పటిదాకా ఒక్క హామీ కూడా నెరవేర్చలేకపోయిందన్నారు. అటు రైతులను మోసం చేస్తూ ఇటు సామాన్య ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తు ప్రభుత్వం అందరిని కష్టాల వైపు నడిపిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కొత్తూర్ మున్సిపల్ కౌన్సిల్ సోమ్లానాయక్, సీనియర్ నాయకులు మధుసూదన్‌రావు, జె.శ్రీనివాస్‌గౌడ్, గోపాల్‌గౌడ్, బ్యాగరి యాదయ్య, కడల శ్రీశైలం, బ్యాగరి సత్తయ్య, దామోదర్‌రెడ్డి, సురేష్, రవినాయక్, బండి సాయి, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.


### కొడంగల్‌లో..

**కొడంగల్, అక్టోబర్ 20ప్రభాతవార్త**

గత ఎన్నికల్లో అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో వైఫల్యం చెందిందని మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్, పట్టణ మాజీ సర్పంచ్ రమేష్‌బాబు, డాక్టర్ నవాజ్, ఉడిమేశ్వరం మధు ఆరోపించారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లా డుతు రూ.2లక్షల రైతు రుణమాఫీని పూర్తి స్దాయిలో చేయకుండా రైతులను నట్టేటా ముంచిందన్నారు. అలాగే రైతు భరోసా కింద ఇస్తామన్న రూ.7500 అమలు ఎక్కడా అని ప్రశ్నించారు. 10 నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా అందించక పోవడం ధారుణమన్నారు. ఆరు గ్యారెంటీల్లో ఇచ్చిన హామీల్లో మహిళలకు రూ.2500, ఆసరా పింఛన్‌ల పెంపు, పేద ఆడపడుచుల పెళ్ళిళ్ళకు ఇస్తామన్న తులం బంగారం అమలు చేయడం లేదన్నారు. మోసపూరిత హామీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం హామీలను విస్మరించిందన్నారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసేంత వరకు రైతులు, ప్రజలకు బీఆర ఎస్ అండగా ఉంటూ పోరాటం చేస్తుందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు హకీం, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ఆమనగల్లులో..

**ఆమనగల్లు, అక్టోబర్20, ప్రభాతవార్త:** రైతు వ్యతిరేక విధానాలను విడనాడి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు, రైతురుణమాఫీ డబ్బులను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతన్నకు ప్రభుత్వ తోడ్పాటు లభించక వ్యవసాయరంగం పూర్తిగా నిర్వీర్యం అయిందని, కాంగ్రెస్ సర్కారు తీరుతో నేడు ఏఒక్క రైతు సంతోషంగా సాగు చేయడంలేదని పత్యానాయక్ విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ రైతులకు మద్దతుగా రాస్తారోకో, ధర్నా కార్యక్రమాలు నిర్వహించింది. ధర్నాలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ జెండాలను చేతబట్టి రాజీవ్ చౌరస్తాలో రైతులతో కలిసి బైఠాయించి రాస్తారోకో నిర్వహించడంతో జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతులను ఆదుకోలేని ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపై నిరసన వ్యక్తం చేస్తూ ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రైతుల పక్షాన చేపట్టిన నిరసన కార్యక్రమం విజయవంతమైందని పత్యానాయక్ అన్నారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్‌గౌడ్, రమేశ్‌నాయక్, ఎనుముల రమేశ్, దేరంగుల వెంకటేశ్, రమేశ్‌నాయక్, లండం యాదయ్య, గుత్తి బాలస్వామి, వడ్డెమోని శివకుమార్, హేమ్లానాయక్, వస్పుల సాయిలు, సైదులు గౌడ్, గణేశ్‌నాయక్, కొమ్ము ప్రసాద్, ఆనంద్, దేవేందర్, శివ, భీమయ్య, అలివేలు, మంగమ్మ, జంగమ్మ, లక్ష్మి, రాములమ్మ, జంగయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు



రోడ్డుపైనే బైఠాయించి నిరసన తెలియజేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

## మురుడేశ్వర రైలును షాద్‌నగర్‌లో ఆపండి

**షాద్‌నగర్, అక్టోంబర్ 20, (ప్రభాతవార్త) :** హైదరాబాద్‌లోని కాచిగూడ నుంచి కర్ణాటకలో గల మురుడేశ్వర్‌కు ప్రతి మంగళవారం, శుక్రవారం రైలు నడపబడుతుందని, షాద్‌నగర్ మీదుగావెళ్లే ఈ రైలును షాద్‌నగర్‌లో ఆపాలని మళనాడు అసోసియేషన్ సభ్యులు పురపాలికలోని 24వ వార్డు కౌన్సిలర్ నందీశ్వర్ సహకారంతో కేంద్ర రైల్వే బోర్డు సభ్యులు డాక్టర్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందించారు. ఇక్కడి నుంచిఅయ్యప్ప స్వామి వద్దకు వెళ్లే భక్తులకు, కర్ణాటక, తమిళనాడు ప్రాంతాలలో ఉన్న పుణ్యక్షేత్రాలు దర్శించే భక్తులకు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగులకు, కార్మికులకు ఇది ఎంతో సౌలభ్యంగా ఉంటుందని వారు వివరించారు. దయచేసి ఇక్కడ కాచిగూడ మురుడేశ్వర్ మధ్య ప్రయాణం చేసే రైలును అపాలని ఈ సందర్భంగాకోరారు. మళ నాడు అసోసియేషన్, షాద్‌నగర్ అధ్యక్షుడు సీమ కుట్టి, కార్యదర్శి జాన్ జాకబ్, ఛైర్మన్ రజన్ అబ్రహం, రవినాయర్, జగదీష్, శశినందన్, కుషన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి మల్లు, ఎమ్మెల్యే కూచుకుళ్ళతో నేతల సందడి



**ఆమనగల్లు, అక్టోబర్20, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల కేంద్రంలో ఆదివారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్, అసెంబ్లీ సభ్యులు మల్లురవి, కూచుకుళ్ళ రాజేశ్‌రెడ్డిలను కలుసుకుని స్థానిక కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు సందడి చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి బయలుదేరుతూ మార్గమధ్యలో ఉన్న ఆమనగల్లులో కొద్దిసేపు వీరు ఆగారు. వీరి రాకను తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మండ్లి రాములు, మాజీ ఏఎంసీ ఉపాధ్యక్షుడు గుర్రం కేశవులు, వస్పుల మూనయ్య, శ్రీనునాయక్, సురేష్‌నాయక్‌తోపాటు పలువురులు కలిసి స్వాగతం పలికారు. ఇరువురు నేతలను శాలువాతో సత్కరించారు. ప్రజాపాలన ప్రజలకు చేర్చాలని ఎంపీ, ఎమ్మెల్యే సూచించారు.

## దేవాలయ నిర్మాణానికి విరాళం

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 20,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చేగిరెడ్డి ఘనాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న కోట మైసమ్మ దేవాలయ నిర్మాణానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లక్షా రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో దేవాలయ నిర్మాణం చేసుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. గ్రామస్తులందరు ఐఖ్యంగ ఉండి గ్రామాలను అభివృద్ధి పరుచుకోవాలని అన్నారు. అందరు ఐఖ్యంగ ఉంటేనే దైవ కార్యక్రమాలు సజావుగ జరుగుతాయని అన్నారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు. మాజి ఎంపిటిసి చంద్రశేఖర్, సత్యనారాయణరెడ్డి, మాజి సర్పంచ్ శివమౌళి, జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మార్కెట్ కమిటీ చైర్మెన్, డైరెక్టర్‌ల ప్రమాణస్వీకారం

**కొడంగల్, అక్టోబర్ 20ప్రభాతవార్త** కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్, డైరెక్టర్‌ల ప్రమాణ స్వీకారం కార్యక్రమం సోమవారం కొడంగల్‌లో నిర్వహించనున్నట్లు మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్, కాంగ్రేస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.అనంద్‌రెడ్డిలు తెలిపారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతు పట్ణణంలోని కేఎస్‌వీ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం ఉదయం 11 గంటలకు మార్కెట్ కమిటీ చైర్మెన్, డైరెక్టర్‌ల ప్రమాణస్వీకారం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకుగాను మండలంలోని రైతులు, కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.

## కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న జ్ఞానేశ్వర్

**శామీర్‌పేట, అక్టోబరు 20, ప్రభాతవార్త** శామీర్‌పేట పెద్ద చెరువు కట్టమైసమ్మ అమ్మవారిని రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ దర్శించుకున్నారు. ఆదివారం శామీర్‌పేట పెద్ద చెరువు కట్టమైసమ్మ ఆలయంలో ఆయన పూజలు చేశారు. ఆయన నగరం నుంచి కరీంనగర్ వెళ్తూ శామీర్‌పేట పెద్ద చెరువు కట్టమైసమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఆగారు. కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్‌కు శామీర్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు పలువురు ఘనంగ స్వాగతం పలికి ఆలయంలో పూజలు చేయించి ఘనంగ ఆయనను సన్మానించారు. ఆయనతో పాటు పలువురు నాయకులు కూడ పాల్గొనటం జరిగింది. రాష్ట్ర చైర్మన్ జ్ఞానేశ్వర్‌కు శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, శామీర్‌పేట మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, కట్టమైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ వి.అశోక్, దూడల వెంకటేశ్, నాయకులు ఎం.అంజనేయులు, ఎం.రాందాసు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని యువకుడి ఆత్మహత్య

**శామీర్‌పేట, అక్టోబరు 20, ప్రభాతవార్త** మజీద్‌పూర్ గ్రామానికి చెందిన వినయ్‌రాజ్ (23) అనే యువకుడు చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం శామీర్‌పేట మండలంలోని మజీద్‌పూర్ గ్రామ పరిధిలోని హనుమండ్లకుంట పక్కనగల చెట్టుకు ఆ యువకుడు కరంటు వైర్‌తో ఉరివేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం మజీద్‌పూర్ గ్రామానికి చెందిన వినయ్‌రాజు (23) అనే యువకుడు బిటెక్ పూర్తి చేశాడు. తన బైక్‌పై ఇంట్లో ఎవ్వరికి చెప్పకుండ ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయినట్లు తెలిపారు. ఆ తరువాత కాసేపటికి వినయ్‌రాజ్ తండ్రి మజీద్‌పూర్‌లోని తన పొలం దగ్గరికి వెళ్లగా అక్కడ వినయ్‌రాజు బైక్ కనపడటంతో వెంటనే చుట్టు పక్కల ప్రాంతాల్లో చూసే సరికి వినయ్‌రాజ్ హనుమండ్లకుంట పక్కన ఉన్న ఓ చెట్టుకు కరంటు వైర్‌తో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుని వేలాడుతూ ఉన్నట్లు తెలిపారు. ఈ విషయంను వెంటనే శామీర్‌పేట పోలీసులకు సమాచారం అందించటం జరిగిందన్నారు. శామీర్‌పేట సిఐ శ్రీనాథ్ పర్యవేక్షణలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి
### ముగ్గురికి గాయాలు

**శామీర్‌పేట, అక్టోబరు 20, ప్రభాతవార్త**

తుర్కపల్లి సమీపంలో రాజీవ్‌రహదారిన జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతిచెందగా, మరో ముగ్గరికి స్వల్పగాయాలు అయినట్లు పోలీసులు పేర్కొన్నారు. శామీర్‌పేట మండలం తుర్కపల్లిలోని జీనోమ్‌వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తుర్కపల్లి-లాల్‌గడిమలక్‌పేట్ పరిధిలో రాజీవ్‌రహదారిన ఉన్న ట్రక్‌లేబై సమీపంలో ఈ సంఘటన జరిగింది. జీనోమ్‌వ్యాలీ పోలీసుల కథనం ప్రకారం జగిత్యాల జిల్లా పైడిపల్లి గ్రామం నుంచి కుమార్ అనే వ్యక్తి తన భార్య సంధ్య(26), కుమారుడు కౌశిక్, అతని బామర్ది ప్రవీణ్‌లు బైక్‌పై హైదరాబాద్‌కు బయలు దేరారు. హైదరాబాద్‌కు వెళ్తుండగ తుర్కపల్లి సమీపంలో లాల్‌గడిమలక్‌పేట్ పరిధిలో రాజీవ్‌రహదారిన గేదె అకస్మాత్తుగా రోడ్డు దాటుతుండగ కుమార్ బైక్ అదుపుతప్పి కింద పడిపోయినట్లు తెలిపారు. ఆ బైక్‌పై వెనక కూర్చున్న భార్య సంధ్య తలకు, ముఖంపైన బలమైన గాయాలు కావటంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. బైక్ నడుపుతున్న కుమార్‌కు, కొడుకు కౌశిక్‌కు, బామర్ది ప్రవీణ్‌లకు స్వల్పగాయాలు కావటంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## రైతుభరోసాను అమలు చేయాలి

### మేడ్చల్‌లో బిఆర్ఎస్ నాయకుల నిరసన

**మేడ్చల్, అక్టోబర్ 20. ప్రభాతవార్త :** రైతులను ఆదుకుంటామని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పంట సాగుకు రైతు బరోసా ఇవ్వకుండా రైతన్నను నట్టేట ముంచి బోగస్ ప్రభుత్వంగా మారిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రైతు బరోసాను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ప్రజలను మోసం చేసి పబ్బం గడుపుకుంటున్నదని ఆరోపించారు. పంట సాగు పెట్టుబడి కోసం ఎకరాకు రూ, 15 వేలు ఇస్తామని చెప్పి గద్దెనెక్కి పది నెలలు దాటినా ఇంతవరకు అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మేడ్చల్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ మధూకర్‌రెడ్డి, డబిల్‌పూర్ పీఎసిఎస్ చైర్మన్ సురేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, నాయకులు శ్రీనివాస్ రాజు, విష్ణుచారీ, గోపాల్‌రెడ్డి, సందీప్ గౌడ్, రఘుపతిరెడ్డి, నాగరాజు, ప్రతాప్, పాండుగుప్త, వెంకటేష్, ఈశ్వరయ్య, రాజశేఖర్, శంకర్, ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శైలేందర్, హరత్‌రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టులకు జలకళ

### రబీ పంటలపై ఆశలు
### 50 వేల ఎకరాలలో సాగుకు సిద్ధం



కోటపల్లి ప్రాజెక్టు

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

భారీ వర్షాలకు ప్రాజెక్టులకు జలకళ వచ్చింది. జిల్లాలోని మూడు మధ్యతరహా నీటి ప్రాజెక్టులు, 400 పైగా చెర్వులు, కత్వాలు ఉన్నాయి. ఆగష్టులోనే ఈ జలాశయాలు పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరుకున్నాయి. దాంతో రబీ సీజన్‌పై రైతులు ఆశలు పెట్టుకున్నారు. పెద్దేముల్ - ధారూరు మండలాల పరిధిలో కోటపల్లి మధ్య తరహా ప్రాజెక్టు కింద 9200 ఎకరాల ఆయకట్టు భూములు ఉన్నాయి. ఇందులో 6 వేల ఎకరాల వరకు రబీ పంటలు పండిస్తారు. వరి, వేరుశనగ వంటి ఆరుగడి పంటలు వేసుకుంటారు. ఈసారి పుష్కలంగా నీరు ఉన్నందున వరి ధాన్యం పండిచేందుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. ఈనెలాఖరు కల్లా ప్రాజెక్టు నీటిని పంటలకు వదలనున్నారు. కుడి, ఎడమ, బేబీ కాల్వల ద్వారా ఎక్కువగా పెద్దేముల్ మండల గ్రామాలకు నీటిని సరఫరా చేస్తారు. ధారూరు మండలంలో కొన్ని గ్రామాలకే ప్రాజెక్టు నీరు అందుతుంది. 24 అడుగుల నీటి సామర్థ్యం గల కోటపల్లి ప్రాజెక్టు ఆధునీకరణకు నిధులు వచ్చిస్తే కాల్వల మరమ్మతులు చేపట్టనున్నారు. తద్వారా యేటా రెండు పంటలు పండించేందుకు వీలువుతుంది. 1967లో నిర్మించిన ఈ ప్రాజెక్టుకు చాలాకాలంగా మరమ్మతులు చేపట్టేందుకు ప్రభుత్వాలు పెద్దగా నిధులు కేటాయించడం లేదు. ఈసారి సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తెచ్చి నిధులు రాబట్టాలని స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే రూ.100 కోట్ల ప్రతిపాదనలు పంపించినట్లు సమాచారం. పరిగి నియోజకవర్గంలో లఖ్నాపూర్ మధ్య తరహా ప్రాజెక్టుకు కూడా జలకళ వచ్చింది. ఈ ప్రాజెక్టు కింద 2 వేల ఎకరాల ఆయకట్టు భూములు ఉన్నాయి. దీని కింద కూడా వరి ధాన్యం పండించనున్నారు. ప్రాజెక్టు ఆధునీకరణకు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నారు. వచ్చే బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్టులకు దండిగా నిధులు కేటాయించవచ్చని అధికారవర్గాలు అంటున్నాయి. యాలాల మండలం జుంటుపల్లి, తాండూరు మండలం జిన్గుర్తి, అల్లాపూర్ ప్రాజెక్టులు, మోమిన్‌పేట మండలం నందివాగు ప్రాజెక్టు, మర్పల్లి మండలం కొంశెట్టిపల్లి ప్రాజెక్టుల కింద 5 వేల ఎకరాలలో పంటలు పండిస్తారు. ఇవి కాకుండా మర్పల్లి, బంట్వారం, యాలాల, బషీరాబాద్, దోమ, కులకచర్ల, పరిగి, ధారూరు, వికారాబాద్, మోమిన్‌పేట, పెద్దేముల్, కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట మండలాల్లో గల ఊర చెర్వుల కింద రబీ పంటలు పండించేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఏడేళ్ల క్రితం మిషన్ కాకతీయ ద్వారా చెర్వుల పూడికతీత చేపట్టడం వల్ల నీటి నిల్వలు పెరిగాయి. చాలా గ్రామాలలో బోరుబావుల్లో కూడా పుష్కలంగా నీటి వసతి ఏర్పడింది. ఇప్పుడిప్పుడే వర్షాలు తగ్గుముఖం పట్టడం వల్ల రబీ పంటలు వేసుకునేందుకు సిద్ధమవుతున్నారు.



మాట్లాడుతున్న విద్యాసాగర్‌రెడ్డి

## పోస్టల్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించేలా కృషి

**చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి**

**చిక్కడపల్లి, అక్టోబరు 20 ప్రభాతవార్త:** పోస్టల్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తానని పోస్టల్ శాఖ తెలంగాణ రాష్ట్ర చీఫ్‌పోస్ట్‌మాస్టర్ జనరల్ డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి వివరించారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నేషనల్ యూనియన్ ఆఫ్ పోస్టర్ ఎంప్లాయిస్ పోస్ట్‌మెన్ అండ్ ఎంపిఎస్‌జిఆర్-సి తెలంగాణ సర్కిల్ ఆధ్వర్యంలో మూడురోజుల సర్కిల్ సమావేశాల ప్రారంభ సభలో విద్యాసాగర్‌రెడ్డి మాట్లాడారు. 8వ వేతన సవరణ కమిటీని వేసి ఇప్పుడున ఆర్థిక విధానానికి అనుగుణంగా వేతనాలను పెంచాలని, కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాఖను ప్రైవేట్‌పరం చేయాలని ఆలోచనను విరమించుకోవాలని కోరారు. కార్మికులు ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమిస్తూ తమ సమస్యల పరిష్కారానికి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎన్‌యూపిఈ సర్కిల్ సెక్రటరీ ఎం.కృష్ణ, హైదరాబాద్ సౌత్‌ఈస్ట్ డివిజన్ నాయకులు జి.హైమావతి, వాసిరెడ్డి శివాజీ, జనాబ్ నిస్సార్ ముజ్వార్, టిఎన్.రహేత్, బి.కృష్ణారావు, శంకర్ గౌడ్, రిసెప్షన్ కమిటీ చైర్మన్ సిహెచ్.నర్సింహారెడ్డి, వైస్‌చైర్మన్ యు.హనుమంతరావు, కార్యదర్శి ఎన్.శ్రీకాంత్, కోశాధికారి కె.శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సగరుల సమగ్రాభివృద్ధికి కృషి

**-అఖిలభారత సగర మహాసభ చైర్మన్ గణపతి ప్రభాకరరావు**

**చిక్కడపల్లి, అక్టోబరు 20 ప్రభాతవార్త:** సగర(ఉప్పర కులంలో పేద వారికి సామూహిక వివాహాలు ఉచితంగా చేసేందుకు తమ కమిటీ నిర్ణయించిందని అఖిలభారత సగర మహాసభ చైర్మన్ గణపతి ఎస్.ప్రభాకరరావు, సగర వైస్‌చైర్మన్ ముత్యాల హరికిషన్ సగరులు తెలిపారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సగర క్షత్రియ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ట్రస్ట్, అఖిలభారత సగర మహాసభ సంయుక్త ఆధ్వర్యంలో వధూవరుల ఉచిత వివాహ పరిచయ వేదిక జరిగింది. సుమారు రెండు వందల జంటలు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా వివాహాలు నిర్వహించడంతో పాటు సగరుల సమగ్రాభివృద్ధికిట్రస్ట్‌ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి యేడాది పది మందికి ఉచితంగా వివాహాలు నిర్వహిస్తామన్నారు. దసరా సమ్మేళనాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సగర మహాసభ ప్రధాన కార్యదర్శి కొండల అనీల్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు శ్రీరాల శ్రీరాములు, కోశాధికారి కమటం వేణుగోపాల్, ఉపాధ్యక్షుడు తంగెడపల్లి శ్రీధర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పర శేఖర్ సగర తదితరులు పాల్గొన్నారు.

## గార్డెన్‌లో ఎంట్రన్స్ ఆర్చి ప్రారంభం



ఆర్చిని ప్రారంభిస్తున్న కిషన్‌రెడ్డి, లావణ్య

**హైదరాబాద్, అక్టోబరు 20 ప్రభాతవార్త:** గోల్నాక్ డివిజన్‌లోని జస్వాల్ గార్డెన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంట్రన్స్ ఆర్చిని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున స్థానిక బస్తీ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం

**నర్సాపూర్ అక్టోబరు 20, ప్రభాతవార్త:** చక్రియాల్‌నుండి వచ్చే మేయిన్ పైప్‌లైన్ లీకేజీకావడంతో వీటి మరమ్మతుల పనులకోసం ఆదివారం నుండి మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ రాజ్ కుమార్ తెలిపారు. ఈచక్రియాల్ నుండి వచ్చె మేయిన్ పైప్‌లైన్ లీకేజీల మరమ్మత్తుల పనుల వల్ల నర్సాపూర్ నియోజకవర్గంలోని నర్సాపూర్, శివ్వంపేట, వెల్దూర్తి, కౌడిపల్లి, కొల్చారం, చిలిపిచేడ్, మాసాయిపేట, హత్నూర మండలాల గ్రామాలకు, అంతేగాక జిన్నారం, గుమ్మడిదల మండలాల గ్రామాలకు నీటి సరఫరా నలిచిపోతుందని తెలిపారు.ఈ మేరకు మంగళ,బుధవారాల్లో మిషన్ బగీరథ నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతుందని తెలిపారు. పైప్‌లైన్ మరమ్మతు పనుల పూర్తికాగానే తిరిగి మిషన్ భగీరథ నీటి సరఫరా కలుగుతుందని ఆయన తెలిపారు.

## ఎయిడ్స్‌పై కళాకారుల ప్రదర్శన

**ఝరాసంగం, అక్టోబరు 20, ప్రభాతవార్త:** ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాల్సిన అవసరం ఉందని స్కోప్ స్వచ్ఛంద సంస్థ డిఆర్పీ రమేష్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎల్గోయి, మచ్నూర్ గ్రామాల్లో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కళాజాత బృంధం కళాకారులు ఆటపాటలతో హెచ్‌వీఐ, సుఖావ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రదర్శన రూపంలో అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో స్కోప్ స్వచ్ఛంద సంస్థ ద్వార ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా హెచ్‌ఐవీ పరీక్షలు నిర్వహిస్తామని, పరీక్షల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో స్కోప్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, కళాకారులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కాపాడుకుంటాం

**-కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధుముదిరాజ్**

**వర్గల్, అక్టోబరు 20 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని ఆ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం వర్గల్ మండలం తునికిఖాల్సా గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డితో కలిసి పాల్గొని పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమ్మతల్లి ఆశీస్సులు, చల్లని చూపు సిఎం రేవంత్‌రెడ్డితోపాటు రాష్ట్ర ప్రజలపై ఉండాలని వారు ఆకాంక్షించారు. గత పాలకులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేయగా, సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక కృషితో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి పనిచేస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించడమే లక్ష్యంగా బిఆర్‌ఎస్, బిజెపి పార్టీలు కుట్రలు పన్నుతున్నాయని, ప్రజల సంపూర్ణ ఆశీస్సులతో కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక, సాహసోపేత నిర్ణయాలతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. అలాగే కాంగ్రెస్ పార్టీకి పటిష్ట నాయకత్వం ఉండగా వారి అండతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి సర్పంచ్, జెడ్‌పిటిసి, ఎంపిటిసి, ఎంపిపి, జెడ్‌పిలను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శ్రీరాం నర్సింలు, గ్రామ అధ్యక్షుడు జెల్ల మల్లేశం, మాజీ ఎంపిపిలు మోహన్, విద్యాకుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సందీప్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి గొడుగు జనార్ధన్, నాయకులు కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, సాయి కిరణ్‌గౌడ్, గణేష్, భరత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నీలం మధు, నర్సారెడ్డిలకు జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

# గ్రూప్-1 పరీక్షల సమస్యలపై సిఎం మొండివైఖరి విడనాడాలి

**సైఫాబాద్, అక్టోబరు 20 ప్రభాతవార్త:** గ్రూప్-1 పరీక్షల సమస్యలపై సిఎం రేవంత్‌రెడ్డి మొండి వైఖరిని విడనాడాలని, పరీక్షలు వాయిదా వేయ్యం అని ప్రకటించడం దుర్మార్గమని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు ఆర్.కృష్ణయ్య విమర్శించారు. గ్రూప్-1 పరీక్షలలో బిసి, ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరుగుతుందని, రిజర్వేషన్‌లు అమలులో అక్రమాలు జరిగాయని, రిజర్వేషన్‌లను ఎత్తివేసే కుట్రలు మానుకోవాలని, జివో నెంబరు 29ని ఎత్తివేసి పై కులాలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిరుద్యోగ జెఎసి ఛైర్మన్ నీల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన 15 విద్యార్థి, యుజన సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 15 రోజులుగా నిరుద్యోగులు ఉద్యమాలు చేస్తేంటే ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తున్నదని, నిరుద్యోగులపై లాఠీచార్జీ చేయడం చేయడం అన్యాయమన్నారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలలో ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు అన్యాయం జరిగిందని మూడు నెలల క్రితమే దీనిని మార్చాలని సిఎంకు పలు

**జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య**



మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

మార్లు విజ్ఞప్తి చేయడం జరిగిందని, చర్చలు జరిగాయని, కాని ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఈ కులాలకు ఉన్నత స్థాయి ఉద్యోగాలు రాకూడదనే కుట్రలతోనే తప్పులను సరిచేయడానికి ముందుకు రావడం లేదని, అంగీకరించడం లేదని ఆర్.కృష్ణయ్య ఆరోపించారు. జివో నెంబరు 29 తప్పని దేశమంతా గగ్గోలు పెడుతుంటే సిఎం, అధికారులు అన్యాయం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా సిఎం ప్రతిష్టకు పోకుండా తప్పులను సరిదిద్దుకుని గ్రూప్-1 పరీక్షలు వాయిదా వేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సి.రాజేందర్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ, నాయకులు రాంకోఠి, మహేష్, శివ, బాలయ్యముదిరాజ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

**-కనీస వేతనం రూ.26వేలకై, సామాజిక భద్రత కోసం ఉద్యమం...టియుసిఐలో ఐఎఫ్‌టియు విలీన సభలో జాతీయ నాయకులు పిలుపు**

**చిక్కడపల్లి, అక్టోబరు 20 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని టియుసిఐ ఆలిండియా ఉపాధ్యక్షుడు అలిక్ చక్రవర్తి(బెంగాల్) పిలుపునిచ్చారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో టియుసిఐలో ఐఎఫ్‌టియు తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘం జరిపిన విలీన సభకు ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ అధ్యక్షత వహించారు. అనంతరం అలిక్ చక్రవర్తి మాట్లాడుతూ కార్మిక చట్టాలను నవీనీకరణ చేస్తున్నామనే సాకుతో 29 కార్మిక ప్రయోజన సంక్షేమ చట్టాలను, నాలుగు లేబర్‌కోడ్స్‌గా మార్చి కేంద్రం గత కార్మిక హక్కులను హరించే చర్యలు చేపట్టిందన్నారు. దేశానికి స్వాతంత్ర్య వచ్చి 77 సంవత్సరాలు అయిందని, అయినా హక్కులడగడమే గగనంగా మారిందని, ఈ స్థితిలో కార్మికవర్గం మరింత ఐక్యంగా ఉద్యమించాలన్నారు. టియుసిఐ జాతీయ ఉపాధ్యక్షుడు ఉమాకాంత్(బెంగాల్) మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక రంగాలలో పనిచేస్తున్న ఐఎఫ్‌టియు రాష్ట్ర కమిటీ టియుసిఐలో చేరడాన్ని స్వాగతిస్తున్నామని, నేడు దేశంలో కార్మికవర్గం మరింతగా ఐక్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్‌టియుఐ జాతీయ కార్యదర్శి దేవవ్రత శర్మ(అసోం) మాట్లాడుతూ ఐఎఫ్‌టియు సంస్థ టియుసిఐలో విలీనం కావడాన్ని




ప్రసంగిస్తున్న టియుసిఐ జాతీయ నాయకులు

హర్షిస్తున్నామన్నారు. విలీన విషయాన్ని ఎన్‌టియుఐ జాతీయ సభ దృష్టికి తీసుకెళ్లి తాము కూడా ఐక్యమయ్యే విషయాన్ని చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. ఐఎఫ్‌టియు ప్రధాన కార్యదర్శి కె.సూర్యం మాట్లాడుతూ తాము గత అనేక దశాబ్దాలుగా ఐఎఫ్‌టియు కార్మిక సంఘంగా పని చేస్తూ వచ్చామని, దేశ ఆర్థిక వ్యవస్థపై, వ్యవస్థ స్వభావంపై అంతర్గతంగా అనేక చర్చలు చేస్తూ వచ్చామని, మారుతున్న కాలమాన స్థితిని అంచనా వేస్తూ ఉద్యమించాలి, కాని అలాంటి కార్యాచరణలేని స్థితిలో తాము ఐఎఫ్‌టియు జాతీయ కమిటీతో 2022లో వేరువర్పుకున్నామన్నారు. దేశంలో టియుసిఐ సంఘటిత, అసంఘటిత రంగాల పురోభివృద్ధికి కృషిచేస్తుందని తెలిసే తాము విలీనం కావడం జరిగిందన్నారు. టియుసిఐ మహారాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ నట్కర్, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ఎల్.పద్మ, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# రంగారెడ్డి జిల్లా సీఎం కప్ 2024 టార్చ్ రిలే ర్యాలీ

**రేపు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో క్రీడాజ్యోతి ర్యాలీ**

**32 జిల్లాలు పూర్తి చేసుకున్న టార్చ్ రిలే**

**ర్యాలీలో వేలాదిగా పాల్గొన్న యువ క్రీడాకారులు**

**ఎల్.బి.నగర్, అక్టోబరు 20 ప్రభాతవార్త:** గ్రామీణ క్రీడారంగాన్ని బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోతున్న సీఎం కప్ 2024ని విస్తృత స్థాయిలో ప్రచారంచేసే ఆలోచనతో నిర్వహిస్తున్న టార్చ్ రిలే ర్యాలీ అక్టోబర్ మూడో తేదీ హైదరాబాద్ నగరం నుండి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమై 31 జిల్లాలు పూర్తిచేసుకుని రంగారెడ్డి జిల్లా కేంద్రానికి చేరుకుంది. పల్లెల నుంచి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సిఎం కప్ ప్రారంభించడం జరు గుతుంది. రంగారెడ్డి జిల్లా టికేఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ కమాన్‌వద్ద ఆదివారం వేలాదిమంది క్రీడా కారుల కేరింతల మధ్య క్రీడాజ్యోతి ప్రారంభమై సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంకి చేరుకుంది.

సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన సభా కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కిగౌడ్, డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య, డిప్యూటీ డైరెక్టర్ చంద్రారెడ్డి, ఆర్డీవో సాయిబాబా, సరూర్‌నగర్ స్టేడియం కోచులు, స్టాఫ్, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్, రంగారెడ్డి జిల్లా ఒలం పిక్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి క్రీడా జ్యోతి సమన్వయ రతన్‌కుమార్‌బోస్, నంద కిషోర్, గోకుల్ యాదవ్, మధు జిల్లా క్రీడా యువజన సంక్షేమ అధికారి వెంకటేశ్వరరావు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వాలీబాల్ అకాడమీ క్రీడాకారులు, పీఈటీలు తెలంగాణ పోలీస్ క్రీడ విభాగం క్రీడాకారులు పాల్గొన్నారు. టార్చ్ రిలే కార్యక్రమం ముగిసిన తర్వాత గ్రామాస్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయిలో చీఫ్ మినిస్టర్ కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తారు.



ర్యాలీలో పాల్గొన్న శివసేనారెడ్డి, మధుయాష్కీగౌడ్

## వైద్యుల నిర్లక్ష్యానికి శిశువు మృతి

**గజ్వేల్ టౌన్, అక్టోబరు 20 (ప్రభాతవార్త):**

వైద్యుల నిర్లక్ష్యానికి శిశువు మృతి చెందిన ఘటన ఆదివారం గజ్వేల్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. తూప్రాన్ మండలం యావాపూర్ గ్రామానికి చెందిన రామునిగళ్ళ మనీల(26) భర్త మహేష్ అదే గ్రామానికి చెందిన ఆశ వర్కర్ రాణితో కలిసి ప్రసూతి కోసం శనివారం ఉదయం 11 గంటలకు గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి వచ్చారు. డ్యూటీ డాక్టర్‌తో మాట్లాడి అడ్మిట్ చేయగా గతంలో మనీలాకు మొదటి కాన్పు సాధారణ ప్రసవం కాగా రెండవ సారి కూడా సాధారణ ప్రసవం అవుతుందని వారి కుటుంబసభ్యులకు వైద్యులు చెప్పారు. బంధువులు ఆపరేషన్ అయినా సరే చేయమని అనడంతో డ్యూటీ డాక్టర్ వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మాకు తెలుసా మీకు తెలుసా అని అనడంతో బంధువులు మిన్నకుండిపోయారు. శనివారం ఉదయం నుండి ఆదివారం ఉదయం 6 గంటల వరకు సాధారణ ప్రసవం కోసం వేచిచూశారు. ఆదివారం ఉదయం ప్రసవం కోసం ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకెళ్ళగా ఒక గంట తర్వాత వైద్యులు శిశువు కడుపులోనే చనిపోయాడని బంధువులకు తెలిపారు. దీంతో బంధువులు ఆందోళన చేస్తూ శనివారం ఆసుపత్రిలో అడ్మిట్ అయిన రోజే ఆపరేషన్ చేసి ఉంటే బాబు బతికేవాడని వైద్యుల నిర్లక్ష్యం వల్లనే బాబు చనిపోయాడని ఆరోపించారు. ఆందోళన జరుగుతున్న విషయం తెలుసుకున్న గజ్వేల్ సిఐ సైదా, ఎస్ఐ శంకర్‌లు సిబ్బందితో కలిసి ఆసుపత్రిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. బంధువులతో సిఐ సైదా మాట్లాడి నచ్చజెప్పారు.



ప్రభుత్వాసుపత్రిలో ఆందోళన చేస్తున్న బంధువులు (ఇన్‌సెట్‌లో మృతి చెందిన శిశువు)

**చిన్న కత్వ కాలువలో**

## పడి యువకుడి మృతి

**న్యాల్‌కల్, అక్టోబరు 20,ప్రభాతవార్త:** ప్రమాదాశాస్తు చిన్నకత్వ కాలువ లో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం మండల పరిధిలోని చాల్కి గ్రామ శివారులో వెలుగులోకి వచ్చింది. హద్నూర్ ఎస్ఐ రాము నాయుడు కథనం ప్రకారం... జహీరాబాద్ పట్టణంలోని పస్తాపూర్‌లో నివాసం ఉంటున్న కుమ్మరి గోపాల్(21) కూలి పనులు చేసుకుంటూ జీవ నం సాగిస్తున్నాడన్నారు. ఇటీవల మద్యానికి బానిసై కూలీ పనులతో వచ్చిన డబ్బులను మద్యానికి ఖర్చుచేస్తూ వస్తున్నాడన్నారు. పనిలో భాగంగా మూడు రోజుల క్రితం న్యాల్‌కల్ మండలంలోని చాల్కి గ్రామానికి చేరుకుని పనులు చేసుకుంటూ గ్రామంలో తిరుగుతూ తెలిసిన వారి వద్ద భోజనాలు చేస్తూ గ్రామంలోని చర్చి వద్ద ఉంటూ వస్తున్న తరుణంలో ఈ నెల 18న గ్రామ శివారులోని చిన్నకత్వ కాలువ వద్దకు స్నానం చేసేందుకు వెళ్లి ప్రమాదావశాస్తు నీటిలోపడి మృతిచెంది ఉంటాడన్నారు. మృతుడి కుటుంబ సభ్యులు కమ్మరి రాంచందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## చికిత్సకు గుర్తు తెలియని వ్యక్తి తరలింపు

**పాపన్నపేట, అక్టోబరు 20, ప్రభాతవార్త:** నీరసించి నడవలేని స్థితిలో పడి ఉన్న గుర్తు తెలియని వ్యక్తిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గాభవాని మాత ఆలయం వద్ద హరిత హోటల్ సమీపంలో గుర్తు తెలయని తెలుపు రంగు చొక్కా, దోతి ధరించిన గుర్తు తెలియని వృద్దుడు (65) పడిఉంటాన్ని గమనించిన భక్తులు విషయాన్ని పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గుర్తు తెలియనివ్యక్తిని 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించామన్నారు. గుర్తు తెలియని వ్యక్తిని ఎవరైనా గుర్తిస్తే 87126 579 20కు సమాచారం అందించాలని ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ కోరారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**కొండపాక, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

కొండపాక మండల పరిధిలోని రవీంద్రనగర్-విశ్వానాథ్‌పల్లి గ్రామ పంచాయతీ పరిదిలో గొడుగు కనకయ్య గతకొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఉప సర్పంచ్ మంద కొమురయ్య మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతుని కుటుంబనికి 50కిలోల బియ్యం సహాయంగా అందించారు.



కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ యువనాయకుడు ముఠా జైసింహా

## ఘనంగా హీరో ప్రభాస్ జన్మదిన వేడుకలు

**ముషీరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** హీరో ప్రభాస్ జన్మదిన వేడుకలు ముషీరాబాద్ నియోజకవర్గంలోని భోలక్‌పూర్ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఘంటసాల క్రీడా మైదానంలో ఆర్టీసీ క్రాస్ రోడ్సు ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభాస్ జన్మదినంతో పాటు ఆయన మొదటి సినిమా ఈశ్వర్ 23 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా 40 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ హాజరై కేక్ కట్ చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రభాస్ ఫ్యాన్స్ పెద్ద ఎత్తున హాజరై సందడి చేశారు. ఈ సందర్భంగా ముఠా జైసింహ మాట్లాడుతూ తెలుగు ప్రజల ప్రతిష్టను తన నటన ద్వారా ప్రపంచానికి చాటి చెబుతున్న ప్రభాస్ అందరి మన్ననలు పొందుతూ, అందరిని ఆకర్షిస్తున్నారని గుర్తు చేశారు. ప్రభాస్ ఫ్యాన్స్ రాష్ట్ర నాయకులు రామకృష్ణ, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి.భాస్కర్‌లు మాట్లాడుతూ కేవలం సినిమాలలో నటించటమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండే ప్రభాస్‌ను ఆదర్శంగాతీసుకుని సామాజిక బాధ్యతతో పనిచేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు సతీష్, నాయకులు వాసుల, వినయ్, భరత్, వెంకట్, ప్రదీప్, సాయి, ప్రేమ్, మోహిత్, ఆనంద్, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లతో**

## బిసిల భవిష్యత్తుకు ప్రమాదం

**దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ ఆవేదన**

**సైఫాబాద్, అక్టోబరు 20 ప్రభాతవార్త:** ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను తక్షణమే రద్దు చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ కేంద్ర, రాష్ట్ర ప్రభుతాలను డిమాండ్ చేశారు. ఈ రిజర్వేషన్‌ల వల్ల బిసి భవిష్యత్తు పెనుప్రమాదంలో పండిందని, దేశంలోని రెండు శాతం లేని ఒసి కులాలలోని పేదల కోసం రాజ్యాంగ రిజర్వేషన్‌ల స్ఫూర్తికి వ్యతిరేకంగా ప్రధాని నరేంద్రమోదీ, ఎన్‌డిఎ, యూపిఎ పక్షాలు కలిసి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ల చట్టాన్ని పార్లమెంట్ ద్వారా విద్యా, ఉద్యోగ రంగాలలో 10 శాతం రిజర్వేషన్‌లను అమలు చేయడానికి తీసుకు వచ్చారని ఆయన ఆరోపించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాస్తావానికి ఒసిల్లోని కోటిశ్వర్లు సైతం ఈడబ్ల్యూఎస్ సర్టిఫికేట్లకు సంబంధించి విద్యా, ఉద్యోగ అవకాశాలు దక్కించుకుంటున్నారని ఆరోపించారు. రిజర్వేషన్‌లు ఇప్పటికే 50 శాతం, ఈడబ్ల్యూఎస్ ముసుగులో మరొక పది శాతం, మొత్తం 60 శాతం రిజర్వేషన్‌లను ఒసిలు దోచుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. 90 శాతం ఉన్న బిసి,ఎస్సీ,ఎస్టీలకు కేవలం 40 శాతం మాత్రమే రిజర్వేషన్‌లు దక్కుతున్నాయన్నారు. అత్యధిక మార్కులు సంపాదించుకున్న బిసిలకు ఉద్యోగాలు రావడం లేదని, తక్కువ మార్కులు సంపాదించుకున్న ఓసిలకు ఈడబ్ల్యూఎస్ పేరుతో విద్యా, ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారని ఆరోపించారు. ఇటీవల నిర్వహించిన గ్రూప్‌ల్లోని ఉద్యోగాలు పోలీస్, ఎక్స్‌సైజ్, డిఎసీ , వివిధ డిగ్రీ, పీజీ అడ్మిషన్‌లలో, విశ్వవిద్యాలయాల ప్రవేశాల్లో బిసిలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ఆర్ఎస్ఎస్, బిజెపి, నరేంద్రమోదీ ఆదేశాల మేరకు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను అమలులో వేగవంతం చేస్తూ బిసిలకు తీరని ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. బిసి ప్రజా ప్రతినిధులు, బిసి సంఘాలు తక్షణమే స్పందించి పోరాటాలకు సిద్ధం కాకపోతే బిసిలకు బానిసత్వం తప్పదని వడ్లమూరి హెచ్చరించారు.

## బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జిగా రాజు

**హుస్నాబాద్ టౌన్, అక్టోబరు 20,ప్రభాతవార్త :** బహుజన్ సమాజ్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జీగా వేల్పుల రాజును నియమిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జక్కుల వెంకన్న ప్రకటించారు. ఆదివారం రోజున పట్టణ కేంద్రంలో నిర్వహించిన నియోజకవర్గ సమీక్ష సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షులు కటికల ఓంప్రకాష్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ అధ్యక్షునిగా గత మూడేళ్లుగా పని చేసిన రాజు సేవలను గుర్తించిన పార్టీ తనకు ఎస్సి సామాజిక వర్గం నుండి నియోజకవర్గ ఇంచార్జీగా బాధ్యతలు అప్పగించినట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నేతన ఇంచార్జీగా ఎన్నికైన రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి ప్రత్యేకె కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. అయితే బిసి సామాజికవర్గం నుండి నియోజకవర్గ ఇంచార్జీగా ఉన్న రవిందర్‌గౌడ్ రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రెడ్డి కార్పొరేషన్‌కు రూ. 5 వేల కోట్లు కేటాయించాలి

**రెడ్డి జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు అప్పన్న రాంరెడ్డి**

**హుస్నాబాద్ టౌన్, అక్టోబరు 20,ప్రభాతవార్త :** అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్డిలకు ఇచ్చిన హామీమేరకు రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతోపాటు రూ. 5వేల కోట్లు కేటాయించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అప్పన్న రాంరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం రోజున పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గంలో అనేక మంది పేద మధ్యతరగతి ప్రజలు ఉన్నారని, వారు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప రెడ్డిల తలరాతలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్డిలకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రెడ్డి కార్పొరేషన్‌తో పాటు నిధులు కేటాయించకుంటే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు రవిందర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, అయిలేని మల్లిఖార్జునరెడ్డి, లక్ష్మారెడ్డి, మహేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాంరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

**జాతీయ స్థాయి పోటీలో గెలిచిన**

## విజేతలకు బహుమతుల అందజేత

**నర్సాపూర్ అక్టోబరు 20, ప్రభాతవార్త:** బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన విష్ణు జాతీయ స్థాయి కాడతోన్ పోటీలో గెలిచిన విజేతలకు బహుమతుల అందజేయడం జరిగింది. విష్ణు జాతీయ స్థాయి కాడతోన్ పోటీ: బిల్డ్ విజన్ 2కె24 బివిఆర్ఐటి సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధ్వర్యంలో ఈ జాతీయ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ బహుమతుల అందజేత కార్యక్రమానికి ఏకవీర గ్రూప్స్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరక్టర్ పోడేటీ అనిల్ ముఖ్య అతిథుగా హాజరయ్యారు. ఈ పోటీలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల 14 కళాశాలల నుండి మొత్తం 40 టీమ్ లు పాల్గొన్నాయి. ఈపోటీలో మొదటి స్థానం వాసవీ కాలేజికి రాగా రెండవ స్థానం బివిఆర్ఐటి కాలేజ్‌నర్సాపూర్, మూడవ స్థానం సెయింట్ మార్టిన్స్ కాలేజ్, కాకతీయ యూనివర్సిటి వరంగల్ జట్లు గెలిచాయి. ఈపోటీల్లో గెలిచిన విజేతలకు సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎస్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ సంజయ్ దూబే. డైరక్టర్ డాక్టర్ లక్ష్మిప్రసాద్, మేనేజర్ బాపిరాజు లబహుమతులను అందజేవారు. ఈసందర్భంగాఅధ్యాపకులు, విద్యార్థుల అసాదారణ ప్రతిభపై ఆనందం వ్యక్తం చేశారు.



జాతీయస్థాయిపోటీలో గెలిచినవారికి బహుమతులందజేస్తున్న దృశ్యం